## రేలకాయలపల్లి ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయుల అరాచకాలు





జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కొసం

ఖమ్మం

గురువారం 5
డిసెంబర్ 2024

# సుందరమయంగా కలెక్టరేట్ ఆవరణ



### గ్రీనరీ పెంపు, గార్డెనింగ్ తో సరికొత్త రూపును సంతరించుకున్న కలెక్టరేట్ జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధతో కలెక్టరేట్ లో పచ్చదనం, ఆహ్లాదకరమైన వాతావరణం

ఖమ్మం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో పచ్చదనం పెంపుకు చర్యలు తీసుకుంటూ ఆహ్లాదకరమైన వాతావరణం ఉండే విధంగా గార్డెనింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రత్యేక శ్రద్ధతో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ నందు పచ్చదనం, ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటులో భాగంగా పూలు, అలంకరణ, వివిధ రకాల మొక్కలను నాటడం జరిగింది. కలెక్టరేట్ లోని ఫౌంటెన్ చుట్టూ, ఆవరణ చుట్టూరా అలంకరణ మొక్కలను నాటడంతో పాటు పూల మొక్కలను కుండీలలో కార్యాలయం ముందు భాగంలో ఉంచడం జరిగింది.





## యస్.బి.ఐ.టి.లో జరిగిన జేబియం క్యాంపస్ డ్రైవ్కు 61 మంది విద్యార్థుల ఎంపిక



## జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో ప్రెస్ మీట్‌లో

శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం లో జరిగిన విలేకర్ల సమావేశం లొ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య మాట్లాడుతూ సండ్ర వెంకట వీరయ్య కి ఇప్పుడు మాదిగ జాతి గుర్తుకు వచ్చిందా లేక స్థానిక సంస్థల ఎన్నికల కోసం కులం గురించి మాట్లాడుతునరో అర్థం కావటం లేదు మాదిగ



# ఎమ్మెల్యే ఇంట అరుదైన ఆపిల్ పంట

-ఖాళీ సమయాలలో మొక్కలపై దృష్టి పెడతాను ఎంఎల్ఏ మట్టా.

సత్తుపల్లి ఫిబ్రవరి 1 ప్రజా జ్యోతి.



సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్ అరుదైన ఆపిల్ పంటను పండించినట్లు శనివారం ఆమె తెలిపారు. ఆమె ఇంట రోజ్ ఆపిల్, వాటర్ ఆపిల్,కమ్మరి కాయలు అని పిలిచే వాటర్ ఆపిల్ చెట్లను పెంచి కాయలు పండించారు. ఈరోజు ఆమె కాయలను చూపిస్తూ, ఈ ఆపిల్ మానవ జాతికి ఎంతగానో ఉపయోగపడుతుందని, ముఖ్యంగా గుండె జబ్బులకు,కొలెస్ట్రాల్, మలబద్ధకానికి,షుగర్,బిపి ఫిట్స్,కిడ్నీలో రాళ్ళు, కరగటానికి ఈ కాయలు, ఈ ఆకులు ఎంతగానో ఉపయోగపడతాయని, శరీరంపై నల్లటి మచ్చలు పోవడానికి,కాలేయ వ్యాధులకు,రొమ్ము క్యాన్సర్, రెక్టింగ్ క్యాన్సర్,చర్మకాంతికి ఉపయోగపడుతుందని ఆమె తెలియజేశారు. ప్రకృతిని ప్రేమించి రాబోయే తరాలకు ఔషధ మొక్కలుగా వాడే ఈ మొక్కను కానుకగా ఇచ్చి వీటిని అభివృద్ధి చేయాలని కోరారు.

## దాసరి ఫణి కుమార్ రెడ్డి కుటుంబానికి అండగా యుటిఎఫ్ ఎమ్మెల్యేలు మట్టా,జారే



సత్తుపల్లి ఫిబ్రవరి 1 ప్రజా జ్యోతి.

ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పని చేస్తూ,ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన దాసరి ఫణి కుమార్ రెడ్డికి టీఎస్ యుటిఎఫ్ లో ఫ్యామిలీ వెల్ఫేర్ ఫండ్ సభ్యత్వం ఉండటంతో, సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టారాగమయి దయానంద్,అశ్వరావుపేట శాసనసభ్యుడు జారే ఆదినారాయణ వారి చేతుల మీదుగా వారి సతీమణి సరితకు రూ 6 లక్ష రూపాయల చెక్కును శనివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబ యజమాని కోల్పోయిన తర్వాత ఇలాంటి సభ్యత్వాలు ఉండటం వల్ల కుటుంబానికి చేదోడు, వాదోడుగా ఉంటాయని అభినందించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు చావా రవి మాట్లాడుతూ ఇప్పటివరకు మరణించిన వారికి 1.98 కోట్ల రూపాయలను పంపిణీ చేయడం జరిగిందని, ఇది ఒక చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉభయ జిల్లాల అధ్యక్షులు రమేష్, పారుపల్లి నాగేశ్వరరావు, ఉమామహేశ్వర్ రెడ్డి, మురళీమోహన్,రమేష్, రాజేశ్వరరావు,సత్తుపల్లి యుటిఎఫ్ అధ్యక్షులు చెరుకు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అదృష్టం వరిస్తే లక్ష రూపాయలకే కోటి రూపాయల ఇల్లు మీ సొంతం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి




ఓ సామాన్యుడు కోటి రూపాయల ఇల్లు కొనుగోలు చేయడం అనేది దాదాపు అసాధ్యం.అటువంటి అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తున్నారు ఖమ్మం లో ఉన్న శ్రీ జయ విలాసిని డెవలపర్స్ అండ్ కన్స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ .కేవలం లక్ష కే ఆ అదృష్టం వరించనుంది.లాటరీ పద్ధతిలో లక్ష కట్టిన వారికి కోటి రూపాయల ఇల్లు సొంతం కాబోతుంది. ఇంతటి సువర్ణ అవకాశాన్ని అందించబోతోంది శ్రీ జయ విలాసిని డెవలపర్స్ అండ్ కన్స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్.లక్ష కట్టు - కోటి రూపాయల ఇల్లు పట్టు ప్రస్తుతం ఖమ్మంలో వినిపిస్తున్న హాట్ టాపిక్ ఇదే రియల్ ఎస్టేట్ చరిత్రలో కనీవిని ఎరుగని రీతిలో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది శ్రీ జయ విలాసిని డెవలపర్స్ అండ్ కన్స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్.డాక్టర్ కుంచపు రాంబాబు ఆలోచనలో నుంచి జాలువారిన ఈ నినాదంతో ఎంతోమంది సామాన్యులకు కోటీ రూపాయల (%+%౦1) జి ప్లస్ వన్ ఇల్లు సొంతం కానుంది.అతి సామాన్య కుటుంబం నుంచి వచ్చిన తాను ప్రతి సామాన్యుడు తన కలల భవనము ను సొంతం చేసుకునేలా ప్రణాళికలు సిద్ధం చేశాడు.దానికి కేవలం లక్ష రూపాయలతో కూపన్ కొనడం మాత్రమే.ఇంటి నిర్మాణం జరిగిన ప్రాంతంలో ఉన్న రేటును బట్టి కోటి రూపాయల ఇంటికి లక్ష రూపాయలతో కూపన్ కొని 100 కూపన్ లు కాగానే లైవ్ లో ప్రజలు,ప్రముఖుల సమక్షంలో లాటరీ పద్ధతుల్లో గెలిచిన వారికి సన్మానం చేసి మరీ ఆ కలల ఇంటిని బహూకరిస్తామని తెలిపారు.వినియోగదారుల విజ్ఞప్తుల మేరకు 70 లక్షల పైన కూడా ఇల్లు నిర్మించి,ఇదే పద్ధతిలో బహుకరించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు.ఖమ్మం నగరానికి అతి చేరువలో ఉన్న రఘునాధపాలెం మండలం పోలీస్ స్టేషన్ ఎదురుగా సకల సౌకర్యాలతో ఈ వెంచర్ ఉంటుందని,ఈ సదా అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఇప్పటికే ఈ వెంచర్లో ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి ఈ స్కీమ్ లో రాయితీ కూడా ఉంటుందని తెలిపారు. నేటి మీ తెలివైన నిర్ణయమే రేపటి మీ పిల్లల బంగారు భవిష్యత్తులి అని అన్నారు.

# పి. ఎస్.డబ్ల్యూ.యు కొత్తగూడెం రీజియన్ కమిటీ అధ్యక్షుడిగా అమర్లపూడి శరత్

సత్తుపల్లి ఫిబ్రవరి1 ప్రజా జ్యోతి.

ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ టి.యు.సి.ఐ అనుబంధ రాష్ట్ర రెండవ మహాసభ ఇల్లందు పట్టణంలోని ఎల్లన్న విజ్ఞాన కేంద్రంలో శనివారం నిర్వహించడం జరిగిందని,రాష్ట్ర కమిటీ లో సత్తుపల్లి నుంచి సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా, కొత్తగూడెం రీజియన్ అధ్యక్షుడిగా అమర్లపూడి శరత్, రీజీయన్ కమిటీ సభ్యులుగా రమేష్, రవి, ప్రసాద్ ను ఎన్నుకోవడం జరిగిందని ప్రగశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి సి వై పుల్లయ్య తెలిపారు. సింగరేణి ప్రస్తారంగా పరిశ్రమంలో పనిచేస్తున్న 30 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులు 56 డిపార్ట్మెంట్లో పనిచేస్తున్నారని ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన శ్రమకు తగిన వేతనం ఇవ్వటం లేదని,సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అన్నారు. మహాసభలో కొన్ని తీర్మానాలు కూడా చేయడం జరిగింది,వేతనాల పెంపుదలకై సింగరేణి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. సింగరేణిలో ఖాళీగా ఉన్న సింగరేణి క్వార్టర్లను కాంట్రాక్ట్ కార్మికులకు కేటాయించాలని డిమాండ్ చేయడం జరిగింది.



గైర్హాజరు పేరుతో విధిస్తున్న పెనాల్టీలను వెంటనే రద్దు చేయాలని, ప్రతి నెల 7వ తారీకు వేతనాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, నర్సరీ,సులభ్,కోల్ట్ ట్రాన్స్పోర్ట్ లాంటి తదితర సెక్షన్లకు సీఎం పిఎఫ్ కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వేతనాల పెంపదలకై తదితర సమస్యల పరిష్కారానికి సింగరేణి వ్యాప్తంగా అన్ని విభాగాల కాంట్రాక్టు కార్మికులు సమ్మెకు సిద్ధం కావాలని పిలుపునివ్వడం జరిగిందనీ వారు తెలిపారు.

# పార్లమెంట్లో బడ్జెట్ పై భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ కామెంట్స్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

**పార్లమెంటు సాక్షిగా తెలుగువారికి గర్వకారణమైన కవి గురుజాడ అప్పారావు పంతులను ఉటంకిస్తూ బడ్జెట్ను ప్రవేశ పెట్టటం తెలుగువారిగా గర్విద్దాం దేశవ్యాప్తంగా అన్ని జిల్లా ప్రధాన ఆసుపత్రిలో డే కేర్ క్యాన్సర్ సెంటర్లను ఏర్పాటు చేసి కేన్సర్ వ్యాధిగ్రస్తులకు ఉచిత వైద్యం అందించడం శుభ పరిణామం గ్రామీణ ప్రాంతాల్లో అన్ని ప్రభుత్వ సెకండరీ పాఠశాలలో మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు బ్రాడ్ బ్యాండ్ కనెక్టివిటీ (భారత్ నెట్) పేరుతో ఉచితంగా నెట్ కనెక్షన్ విద్యార్థులకు అందించటం శుభపరిణామం రైతు సోదరుల కోసం కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల భాగస్వామ్యంతో ప్రధానమంత్రి దన్ ధాన్య కృషి యోజన పథకం పేరుతో తక్కువ ఉత్పాదకత మద్యస్థ పంట కలిగిన 100 జిల్లాలను ఈ పథకం కింద లబ్ధి చేకూరాలని ఉంది దీని ద్వారా 1.7 కోట్ల మంది రైతులకు మేలు జరుగుతుంది.8 కోట్ల మంది చిన్నారులు కోటి మంది బాలింతల కోసం అంగన్వాడి 2.0 పేరుతో పౌష్టికాహారం అందించటం శుభపరిణామం శనివారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన 2025- 26 బడ్జెట్లో 12 లక్షల వార్షిక ఆదాయం ఉన్న మధ్యతరగతి ప్రజలకు ఉద్యోగులకు పన్ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించడం మధ్యతరగతి కుటుంబాల పట్ల నరేంద్ర మోడీ ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను తెలియజేస్తుంది.సూక్ష్మ మధ్యతరహా పరిశ్రమలకు ప్రోత్సాహాలను అందించటం అభినందనీయం 10 లక్షల విలువైన క్రెడిట్ కార్డులు మొదటి సంవత్సరం 10 లక్షల కార్డులు జారీ లక్షల మంది ఎస్సీ, ఎస్టీ మహిళలకు ఔత్సాహక పారిశ్రామికవేత్తల కింద ఒక్కొక్కరికి 2 కోట్ల రూపాయల రుణాలు మంజూరు చేయటం శుభపరిణామం ఇది పూర్తిగా పేద మధ్యతరగతి కుటుంబాలకు మరియు రైతు సోదరులకు, విద్యార్థులకు, బాలింతలకు, లబ్ధి చేకూర్చే బడ్జెట్, ఇంత మంచి బడ్జెట్ను ప్రవేశపెట్టిన కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ కి భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా శాఖ నుండి ఉదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.**



# యస్.బి.ఐ.టి. లో జరిగిన జేబియం క్యాంపస్ డ్రైవ్కు 61 మంది విద్యార్థుల ఎంపిక

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



ప్రముఖ అంతర్జాతీయ ఆటో రంగ సంస్థ జేబియం గ్రూప్ సంస్థకు తమ కళాశాలకు చెందిన 61 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఆటో రంగంలో పెరుగుతున్న ఆదరణ దృష్ట్య ఎంపికైన విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉందని కృష్ణ అభిప్రాయ పడ్డారు. శనివారం కళాశాల ఆవరణలో నిర్వహించిన ఎంపికలలో ప్రతిభ కనబరచిన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అంది వచ్చిన అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని వారు సూచించారు. 37 దేశాలలో విస్తరించి ఉన్న జేబియం సంస్థ తమ కళాశాల విద్యార్థులను ఎంపిక చేయడం పట్ల కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి హర్షం వ్యక్తం చేసారు. వివిధ దశలలో నిర్వహించిన పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు వార్షిక ఆధాయంగా 2 లక్షల పై చిలుకు అందుతుందని వారు తెలిపారు. తదనంతర కార్యక్రమంలో ఎంపికైన విద్యార్థులను అభినందించారు. గ్రాడ్యుయేట్ ట్రైనీ ఇంజనీర్ ఉద్యోగానికి గాను నిర్వహించిన ప్రాంగణ నియామకాలకు ఈ.ఈ. ఈ. ఈ.సి.ఈ. విద్యార్థులకు అవకాశం కల్పించామని కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్ తెలిపారు. ఆటో రంగం, బస్సులు మరియు ఎలక్ట్రిక్ వెహికిల్స్ తయారీలో అంతర్జాతీయంగా విస్తరించిన జేబియం సంస్థ తమ విద్యార్థులను ఎంపిక చేడడం సదవకాశం అని వారు తెలిపారు. భవిష్యత్ ఎలక్ట్రిక్ వెహికిల్స్ దని, రవాణా రంగంలో మరిన్ని ఆవిష్కరణలు రానున్నాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జేబియం సంస్థ హెచ్. ఆర్. హెడ్ బి. ప్రేమా నాథ్, అసిస్టెంట్ మేనేజర్ పురుషోత్తం తో పాటు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా౹౹ ఎ.వి.వి. శివ ప్రసాద్, డా౹౹ జె. రవీంద్రబాబు, డా? యన్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# చట్టం ముందు అందరూ సమానమే

-జడ్జి శ్రీనివాస్

## -సాయిస్ఫూర్తిలో న్యాయ విజ్ఞాన సదస్సు.

సత్తుపల్లి ఫిబ్రవరి 1 ప్రజా జ్యోతి.



మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో అన్ని ఇంజనీరింగ్ శాఖలు, డిప్లమా,మాస్టర్ ఆఫ్ బిజినెస్,అడ్మినిస్ట్రేషన్ విద్యార్థిని,విద్యార్థులకు శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆరవ తరగతి అదనపు జిల్లా జడ్జి ఎం.శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్షరాస్యత, చట్టాలపై అవగాహన, వెనుకబడిన వర్గాలకు న్యాయ సేవలను కోరుకునే వారికి కల్పించడం లక్ష్యంగా ఈ సదస్సు ఏర్పాటు చేశారన్నారు. చట్టపరమైన అవగాహన అనేది చట్టాల నిర్మాణంలో,చట్ట పాలనలో పాల్గొనడానికి, ప్రోత్సహించడం సహాయపడుతుందని,కోర్టు తీర్పును వెలువరించే ముందు అనే అంశాలను క్షుణ్ణంగా,పరిశీలించి, పరిశోధించి కులంకుశంగా వివరణతో కూడిన తీర్పులను వెలువరించటం జరుగుతుంది అన్నారు. అంతేకాకుండా చట్టం ముందు అందరూ సమానమేనని తప్పు చేసిన వారు ఖచ్చితంగా శిక్ష అనుభవించాల్సిందేనని తెలియజేశారు. ఒక సామాన్య వ్యక్తి గా చట్టం మీద అవగాహన లేక తెలియదు అని చెప్పడం కూడా తప్పుగానే ప్రకటించబడుతుందని, భారత న్యాయ సంహిత తెలియజేస్తుంది. ప్రభుత్వ వారి ఆదేశాలు సారంగా కళాశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన తెలియజేశారు.జీవితాన్ని ఎంజాయ్ చేయాలని ఉంటే తప్పులేదు కానీ ఎదుటివారికి ఇబ్బంది కలగకుండా చూడాలి అన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఊటుకూరి శేషారత్నకుమారి మాట్లాడుతూ విషసంస్కృతిని కఠినంగా అణచివేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అనంతరం కళాశాల యజమాన్యం జడ్జిని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి, వివిధ విభాగాల అధిపతులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నిర్మలమ్మ పద్దు అదుర్స్ అన్న బీజేపీ రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు

## -ఉపాధి కల్పన, మధ్యతరగతి ప్రజలే దేశ అభివృద్ధికి కీలకమన్న కేంద్ర ప్రభుత్వం.

## - ఈ బడ్జెట్ మధ్య తరగతికి వరాల జల్లు అన్న తాండ్ర వినోద్ రావు.

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



శనివారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ చాలా ఆశా జనకంగా ఉందని ఒకసారి బడ్జెట్ ని పరిశీలిస్తే మునుపెన్నడు లేని విధంగా దేశ అభివృద్దే లక్ష్యంగా మధ్యతరగతి కుటుంబాల అభివృద్ధికి బాటలు వేసినట్లు కనిపిస్తుందని బిజెపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు అన్నారు. మధ్యతరగతి ప్రజల కోసం 40వేల గృహాలు బడ్జెట్లో ప్రవేశ పెట్టడం, 12 లక్షల వరకు ఇన్కమ్ టాక్స్ లేకపోవడం, నగరాల అభివృద్ధి కొరకు అర్బన్ చాలెంజ్ ఫండ్ క్రింద లక్ష కోట్లు మంజూరు చేయడం, విద్యుత్ రంగంలో సంస్కరణలు, యువత లో నైపుణ్యం పెంచేందుకు ప్రత్యేక శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయడం, రైతులకు ఇచ్చే వడ్డీ రాయితీ 5లక్షలకు పెంచడం, కొత్తగా 117 ప్రాంతాలకు విమాన సర్వీసులు ఏర్పాటు చేయడం దానివల్ల దాదాపు 4కోట్ల మందికి విమాన సర్విస్ వెసులు బాటు కానుందని,క్యాన్సర్ బల్క్ డ్రగ్ తయారీకి పన్ను మినహాయింపు దానివల్ల తగ్గనున్న క్యాన్సర్ మరియు అరుదైన వ్యాధుల ఔషధాల ధరలు, 200 డే కేర్ క్యాన్సర్ కేంద్రాల ఏర్పాటు, పురాతన వ్రాత ప్రతుల సర్వే, డాక్యుమెంటేషన్ కొరకు జ్ఞాన భారతం, 2033 నాటికి ఐదు స్వదేశీ రియాక్టర్ల నిర్మాణం, పీఎం జన్ ఆరోగ్య యోజన కింద ఆరోగ్య భీమా ఇలా అనేక అంశాలు ఉన్నాయని ఈరోజు లోక్ సభలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ దేశ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఉందని వారు ఈ సందర్భంగా తెలియచేస్తూ సంతోషాన్ని వెలిబుచ్చారు.

# పలు మృతుల కుటుంబాలకు మట్టా నివాళి



సత్తుపల్లి ఫిబ్రవరి1 ప్రజా జ్యోతి.

మండల పరిధిలోని సిద్దారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త గద్దల రమేష్ అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. అదేవిధంగా వేంసూర్ మండల పరిధిలోని రాజు గూడెం గ్రామానికి చెందిన కొల్లి రాణి ఇటీవల మృతి చెందడంతో,శనివారం ఆమె దశదిన కర్మ కావడంతో, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. అదేవిధంగా కొల్లిరాణి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు,మట్టా చెన్నారావు,రఫీ,కమల్ పాషా, గొల్లమూడి మధు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

సత్తుపల్లి ఫిబ్రవరి1 ప్రజా జ్యోతి.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని పట్టణ ఏ ఈ శరత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 33/11 కెవి సబ్ స్టేషన్,టౌన్ వన్ ఫీడర్ మెయింటెన్స్ నిమిత్తం జలగం నగర్,ఎన్టీఆర్ నగర్, కృషి బైపాస్ రోడ్డు, విద్యానగర్,వాణి విద్యాలయం, మిస్టు కాలేజీ రోడ్లలో విద్యుత్ సరఫరాకు ఉదయం 09:30 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, అంతరాయం కలుగుతుందని తెలియజేశారు. వినియోగదారులందరూ సహకరించాలని కోరారు.

# తోటకూరి రాంబాబుకి వైద్య నిమిత్తం ఎల్ఓసి అందింజేసిన ఎమ్మెల్యే



కారేపల్లి,ఫిబ్రవరి 01, ప్రజా జ్యోతి:

సింగరేణి మండలము సీతారాంపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తోటకూరి రాంబాబు ఇటీవల కిడ్నీ సంబంధిత సమస్యతో హైదరాబాదులోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.కిడ్నీ సమస్య తీవ్రంగా ఉందని గుర్తించిన వైద్యులు సంబంధిత కిడ్నీని తొలగించి మరో కిడ్నీని ఏర్పాటు చేశారు.ఈ విషయం తెలుసుకున్న వైరా శాసనసభ్యులు మలోత్ రాందాస్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి హైదరాబాదులోని ఆసుపత్రిలో పరామర్శించి చికిత్స ఖర్చులకోసం ఎమ్మెల్యే నిధులనుండి ఏడున్నర లక్షల రూపాయల ఎల్ఓసిని రాంబాబు సతీమణి తోటకూరి శోభారాణికి శనివారం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీనియర్ నాయకులు రాంబాబు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు,డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య తదితరులు ఉన్నారు.

# ఉపాధిహామీ సిబ్బందికి వేతనాలు చెల్లించాలని వినతి





మధిర ఆర్సి ప్రజా జ్యోతి

మధిర మండల పరిషత్ కార్యాలయం లో పని చేస్తున్న ఉపాధిహామీ సిబ్బందికి గత మూడు నెలలుగా ప్రభుత్వం జీతాలు చెల్లించడం లేదని, కుటుంబ పోషణ కూడా భారంగా ఉందని.. ప్రభుత్వం వెంటనే స్పందించి మూడు నెలల జీతాలు వెంటనే విడుదల చేసే విధంగా ప్రభుత్వానికి సిఫారసులను పంపించాలని కోరుతూ ఖమ్మం జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఆవుల సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ఎం పి డి ఓ బి వెంకటేశ్వర్లు కి ఉద్యోగులు అందరూ కలిసి వినతిపత్రం అందించారు. రాష్ట్ర జె ఏ సి పిలుపు మేరకు శనివారం ఉద్యోగులు నల్ల బ్యాడ్జి లు ధరించి పెన్ డౌన్ కార్యక్రమం నిర్వహించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏ పి ఓ సూదిని జానకిరామిరెడ్డి, జె ఇ బొల్లెద్దు విజయ్ కుమార్, టెక్నికల్ అసిస్టెంట్ లు రేలచర్ల అనిల్ కుమార్, బోడేపూడి వాణి, గుజ్జర్లపూడి శాంతయ్య, కంప్యూటర్ ఆపరేటర్ లు సుగ్గల గిరీష్, అదరం సుజాత లు పాల్గొన్నారు.

## మధిర పట్టణ ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా సజ్జ ప్రసాద్

-డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఆదేశాలతో నియామక పత్రం అందజేత






మధిర ఆర్సి ప్రజా జ్యోతి

కాంగ్రెస్ పార్టీ సామాజిక విభాగాల అధ్యక్షులు నియామకాల కార్యక్రమాల్లో భాగంగా పట్టణ ఎస్టీ సెల్ అధ్యక్షునిగా సజ్జ ప్రసాద్ ను నియమించారు. ఈ మేరకు పార్టీ కార్యాలయంలో మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు బాణావత్ రమణ నాయక్ సమక్షంలో మండల పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా సూరంశెట్టి మాట్లాడుతూ డిప్యూటీ సీఎం మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు నియామకం చేపట్టడం జరిగిందని అన్నారు. పార్టీ నీ బలోపేతం చేసే దిశగా కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలను పటిష్టం చేయడం జరుగుతుందని రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు మున్సిపాలిటీ ఎన్నికలలో పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. తనకు ఎస్టి సెల్ పట్టణ అధ్యక్షునిగా నియమించడం పట్ల సజ్జ ప్రసాద్ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కి, పార్టీ మండల కమిటీ పట్టణ కమిటీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ మిర్యాల రమణ గుప్తా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు తోపాటు పార్టీ ముఖ్య నాయకులు అనుబంధ సంఘాల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. తనకిచ్చిన పదవికి న్యాయం చేస్తానని పార్టీ గెలుపులో కీలకపాత్ర పోషిస్తానని ప్రసాద్ పేర్కొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ప్రెస్ మీట్ లో

-జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం లో జరిగిన విలేకర్ల సమావేశం లొ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య మాట్లాడుతూ సంద్ర వెంకట వీరయ్య కి ఇప్పుడు మాదిగ జాతి గుర్తుకు వచ్చిందా లేక స్థానిక సంస్థల ఎన్నికల కోసం కులం గురించి మాట్లాడుతునరో అర్థం కావటం లేదు మాదిగ ఏబీసీడీ వర్గీకరణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది దానికి సాక్ష్యం సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన వెంటనే అసెంబ్లీ లొ మా ముఖ్యమంత్రి స్పష్టమైన ప్రకటన చేశారు దాని కొనసాగింపుగా ఏక సభ్య కమిషన్ ను నియమించి న్యాయ పరంగా ఎలాంటి చిక్కులు లేకుండా చేయటనే ప్రభుత్వం పని చేస్తుంది. మాదిగ ఏబీసీడీ అమలు చేసి తీరుతుంది మా కాంగ్రెస్ ప్రభుత్వం. చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్ కి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది తప్పకుండ అమలుచేసి తురితుంది. మీరు 10 సం,,లు అధికారం లో ఉండి ఏమి చేశారు మాదిగ జాతి కానీ దళితలు కానీ, మాదిగ మంత్రి లేకుండా చేసిన పార్టీ మీ పార్టీ ఆ రోజు మాదిగ జాతి గుర్తుకు రాలేదా, మాదిగ ఉప ముఖ్య మంత్రి తాటికొండ రాజయ్య ను తొలగించినప్పుడు మాదిగ జాతి గుర్తుకు రాలేదా మాజీ ఎమ్మెల్యే గారికి, ఎస్సీ కార్పొరేషన్ అసలు ఉందొ లేదో తెలియదు మీ ప్రభుత్వం లొ, ఒక్క దళితడు కి లోన్స్ రాలేదు, ఇండ్లు ఏమి ఇవ్వలేదు దళితులకు మూడు ఎకరాలు ఇస్తా అని ఒక్క ఎకరం కూడ ఇవ్వలేదు అప్పుడు మీరు ఏమి చేసారు, అప్పుడు జాతి ఏమయినది, దళిత బంధు కూడా ఆ రోజు మరియమ్మ లాక్ అప్ డెత్ జరిగితే అప్పుడు సీఎల్పీ నాయకులగా భట్టి విక్రమార్క్ పోరాటం చేస్తే దళిత బంధు వచ్చింది మీరు గాని మీ పార్టీ నాయకులు పోరాటం చేస్తే రాలేదు, మాదిగ జాతి ఎక్కువ ఉన్న నియోజకవర్గం లొ మీరు మాదిగ అయివుండి కూడా మీరు ఓటమి పొందారు అంటే సత్తుపల్లి లొ కాంగ్రెస్ పార్టీ కి మాదిగ జాతి ఓట్లు వేసి గెలిపించారు అప్పుడైనా మీకు అర్థం కావాలి కదా మాదిగ జాతి కాంగ్రెస్ పార్టీ వైపు ఉంది అని ఇప్పుడు మీరు కొత్తగా కాంగ్రెస్ పార్టీ నీ మాదిగ జాతి నుండి వేరు చేయాలనే మీ మాటలను మాదిగ జాతి నమ్మాదు మిమ్మల్న మీ పార్టీ నీ నమ్మరు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల లొ జిల్లా లొ కాంగ్రెస్ పార్టీ కే దళితలు మాదిగలు ఓట్లు వేసి భట్టి విక్రమార్క్ శ్రీనివాస రెడ్డి తుమ్మల నాగేశ్వరావు, పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ నాయకత్వం లొ అత్యదిక సీట్లు గెలుస్తాంమని తెలియజేస్తున్నం. ఈ సమావేశం లొ దళిత నాయకులు వంగూరి రవి, కొలికపింగు సుదర్శన, తోళ్ళ రాకేష్, కుక్కల నరేష్, కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్, గుడిబోయిన వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# సుందరమయంగా కలెక్టరేట్ ఆవరణ

-గ్రీనరీ పెంపు, గార్డెనింగ్ తో సరికొత్త రూపును సంతరించుకున్న కలెక్టరేట్

-జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధతో కలెక్టరేట్ లో పచ్చదనం, ఆహ్లాదకరమైన వాతావరణం





ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



ఖమ్మం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో పచ్చదనం పెంపుకు చర్యలు తీసుకుంటూ ఆహ్లాదకరమైన వాతావరణం ఉండే విధంగా గార్డెనింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రత్యేక శ్రద్ధతో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ నందు పచ్చదనం, ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటులో భాగంగా పూలు, అలంకరణ, వివిధ రకాల మొక్కలను నాటడం జరిగింది. కలెక్టరేట్ లోని ఫౌంటెన్ చుట్టూ, ఆవరణ చుట్టూరా అలంకరణ మొక్కలను నాటడంతో పాటు పూల మొక్కలను కుండీలలో కార్యాలయం ముందు భాగంలో ఉంచడం జరిగింది. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వద్ద ఏర్పాటు చేసిన గార్డెనింగ్ లో, పూల కుండీలలో కలెక్టరేట్ కు వచ్చే సందర్శకులకు ఆహ్లాదాన్ని పంచేలా పోయిన్సెట్టియా రెడ్, మినీ ఇగ్సొర, టోపియరీ – ఫికస్ బ్లాక్, అరెకా పామ్, సైకస్, పెన్సిల్ పెయిన్, హేలికోనియా ఆరంజ్, కోలియస్ రెడ్, బ్లాకు ఏరాంతమం, దేనేలియ వేరిగేటేడ్, ట్యూబ్ రోజ్ –డబల్ ఫ్లవర్, ట్యూబ్ రోజ్ సింగిల్ ఫ్లవర్, లెమన్ గ్రాస్, క్రీపర్, ఆగ్లోనియ, చైనా బాక్స్, క్రైసాంతిమం, హైబ్రిడ్ రోజ్, రాయల్ పామ్, గోల్డెన్ దురంత, రాదర్ మాచెర వంటి రకాల దాదాపు 12 వేలకు పైగా మొక్కలను ఏర్పాటు చేశారు. కలెక్టరేట్ భవనం మధ్యలో అందమైన ఆకృతిలో పచ్చిక పూల మొక్కలను ఫౌంటేన్ చుట్టూ అద్భుతంగా నాటడం జరిగింది. ఈ గార్డెన్ తో జిల్లా కలెక్టరేట్ సరికొత్త రూపును సంతరించుకుంది. సమీకృత జిల్లా కలెక్టరేట్ వద్ద గార్డెనింగ్ తో పాటు కలెక్టర్ ఛాంబర్ ప్రక్కన, ప్రవేశం దగ్గర, కార్యాలయాల వద్ద కుండీలలో మొక్కలను అధికారులు ఏర్పాటు చేశారు.

# బిఆర్ఎస్ పార్టీ క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ

**-ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

శనివారం తెలంగాణ భవన్ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు భారత రాష్ట్ర సమితి క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ,బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ మరియు మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, పగడాల నాగరాజు, ఉన్నం బ్రహ్మయ్య, కనగాల వెంకటరావు, నాయకులు ముత్యాల వేంకటప్పరావు, బొమ్మెర రామ్మూర్తి, బలుసు మురళీకృష్ణ, పగడాల నరేందర్, నెమలికొండ వంశీ, అంబేద్కర్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన ఎమ్మెల్యేలు





**కారేపల్లి,ఫిబ్రవరి 01, ప్రజా జ్యోతి:**

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి, ఉద్యోగ సంఘాల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ దామల్ల సర్వయ్య మాతృమూర్తి వెంకమ్మ దశదినకర్మలు శనివారం సింగరేణి మండల పరిధిలోని పేరుపెల్లి గ్రామంలో జరిగాయి.ఈ కార్యక్రమానికి చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆర్ కె నాగరాజులు హాజరై వెంకమ్మ చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు.ఆ కుటుంబానికి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.అంతకుముందు కారేపల్లిలో అంబేద్కర్ సెంటర్ వద్ద సింగరేణి మండల మాల మహానాడు ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలకు ఘన స్వాగతం పలికారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జై భీమ్ నినాదాలను చేశారు.అనంతరం ఎమ్మెల్యేల చేతుల మీదుగా మాల మహానాడు క్యాలెండర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఇరువురి ఎమ్మెల్యేలకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు తలారి చంద్ర ప్రకాష్,పప్పుల నిర్మల,నాగరాజు,మెదరి టోనీ,చెవుల చందు,కందుల ప్రసాద్,శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

# రేలకాయలపల్లి ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయుల అరాచకాలు




**కారేపల్లి, ఫిబ్రవరి1, ప్రజా జ్యోతి:**

సింగరేణి మండల పరిధిలోని రేలకాయలపల్లి ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల మధ్య వర్గ పోరు చిలికి చిలికి రచ్చగా మారి తీవ్ర రూపం దాల్చింది. డిప్యూటీ వార్డెన్ గా పనిచేస్తున్న భూక్య వెంకటేశ్వర్లు అదే పాఠశాలలో విద్యార్థులను లైంగికంగా వేధిస్తున్నాడని విద్యార్థులు జనవరిలో హెచ్ఎం నునావత్ శ్రీనివాసరావుకు ఫిర్యాదు చేశారు.ఈ ఫిర్యాదు వ్యవహారంపై ప్రధానోపాధ్యాయుడు పిలిపించి విషయంపై వివరాలు అడిగారు.తనపై అందరూ కావాలని ఆరోపణలు చేస్తున్నారని ఉపాధ్యాయుడు వివరణ ఇచ్చారు.ఈ వ్యవహారం విషయంలో ప్రధానోపాధ్యాయుడు ఐటిడిఏ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు.వ్యవహారంపై జనవరి 20వ తేదీన ఏటీడీఓ జహీరుద్దీన్ పాఠశాలకు వచ్చి ఉపాధ్యాయులు, విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జరిగిన విషయాలపై వివరాలను నమోదు చేసుకున్నారు. జనవరి 31వ తేదీన డిప్యూటీ వార్డెన్ వెంకటేశ్వర్లును సస్పెండ్ చేస్తున్నట్లు నివేదిక పాఠశాలకు వచ్చింది. నివేదికను వార్డెన్ కు ఇచ్చేందుకు ప్రధానోపాధ్యాయుడు పిలిపించడంతో తనపై చెడు ఉద్దేశంతోనే చేస్తున్నారని వాదించారు.మనస్థాపన చెందిన వార్డెన్ గదిలోకి వెళ్లి కడుపు ఉబ్బుకు వేసుకునే మాత్రలు మింగి ఆత్మహత్యాయత్నం చేశారు. విషయం గమనించిన అక్కడే ఉన్న సహా ఉపాధ్యాయులు వెంటనే ఇల్లెందు ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లారు. అక్కడినుండి ఖమ్మం ప్రైవేటు వైద్యశాలలో ఐసీయూలో ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు.

# సింగరేణి మండల పెయింటర్స్ వనసమారాధన మహోత్సవం



**కారేపల్లి,ఫిబ్రవరి 01, ప్రజా జ్యోతి:**

సింగరేణి మండల కేంద్రంలో శనివారం ఘనంగా పెయింటర్స్ వనభోజనమహోత్సవాన్ని జరుపుకున్నారు.మండల కేంద్రంలోని మేరీ మాత ప్రాంగణంలో పెయింటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నక్క సురేష్, కార్యదర్శి గుంజారవి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెయింటర్స్ నూతన కమిటీ ఎన్నిక సందర్భంగా ఈ కొత్త సంవత్సరంలో అందరు కలిసిమెలిసి సుఖసంతోషాలతో ఉండాలనే ఉద్దేశంతో ఈ వనభోజన మహోత్సవాన్ని జరుపుకున్నామని అన్నారు.పని దొరకని రోజుల్లో పస్తులు ఉండాల్సి వస్తుందని,పెయింటర్ కార్మికుల పరిస్థితి దయనీయంగా ఉందని రాష్ట్ర ప్రభుత్వం పెయింటర్స్ ని గుర్తించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.యూనియన్ అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నుకున్నందుకు కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నూతన కమిటీలో అధ్యక్షులు నక్క సురేష్ కార్యదర్శి,గుంజ రవి ఆదర్లవెంకటేష్,కొండ్రు సాయి,పానుగంటి సత్యం, సలహాదారులుగా జిట్టబోయిన కుమారస్వామి ఆదెర్ల రామారావు,పూజా వెంకటేష్,అప్సర్ ఎస్.కె.అబ్దుల్ మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

# మా రోడ్లను బాగు చేయించండి

**-రేగుల గూడెం గ్రామపంచాయతీ ప్రజలు.**



**కారేపల్లి, ఫిబ్రవరి 1, ప్రజా జ్యోతి:**

మా గ్రామానికి వచ్చు రహదాలను బాగు చేయించండి అని సింగరేణి మండల పరిధిలోని రేగుల గూడెం గ్రామపంచాయతీ నాయకులు శనివారంవైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయకుని సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, కారేపల్లి సంత మాజీ చైర్మన్ అడ్డగోడ ఐలయ్యతో కలిసి గ్రామాలలో ఉన్న సమస్యల గురించి ఎమ్మెల్యేకు తెలియజేశారు.రేగులగుడెం పంచాయతీ రామకృష్ణ పురము గ్రామానికి రహదారి మధ్యలో చెరువు కట్టల పైన ఉన్న కంకర రోడ్డును బీటీ రోడ్డుగా మార్చాలని గ్రామస్తులు ఎమ్మెల్యేను కోరారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఐటీడీఏ డీఈ , ఎఇ కి ఫోన్ చేసి వెంటనే ఆ రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు.డిఈ, త్వరలోనే ఆ రోడ్లు పూర్తి చేస్తామని ఎమ్మెల్యేకు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మా సమస్య విన్న వెంటనే పరిష్కారం మార్గం చూపించినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## అంకీకి నివాళులర్పించిన కాంగ్రెస్ నేత బాధావత్ సైదులు నాయక్



**తల్లాడ(వైరా), ఫిబ్రవరి 1 ( ప్రజా జ్యోతి న్యూస్ ):**
వైరా నియోజకవర్గ పరిధిలోని కొనిజర్ల మండలంలోని ఉప్పలచెలక గ్రామానికి చెందిన కొర్రా అంకి ఇటీవల మృతి చెందారు. శనివారం ఆమె దశదిన గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ వైరా నియోజకవర్గ నాయకులు, గ్రామ మాజీ సర్పంచ్ బాదావత్ సైదులు నాయక్ హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో నాయకులు గుగులోతు శ్రీను, గుగులోతు నరసింహారావు, గుగులోతు రాజా, గుగులోతు నరసింహారావు, తదితరులు ఉన్నారు.

## లక్ష డప్పులు వేల గొంతులు పోస్టర్ ఆవిష్కరణ



**కల్లూరు ఫిబ్రవరి 01(ప్రజా జ్యోతి):**
మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని శాంతినగర్ కమ్యూనిటీ హాల్ నందు ఎస్సీ వర్గీకరణ అమలుకై లక్షల డప్పులు వేల గొంతులు పోస్టర్ కరపత్రాలను ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సంగెపు రామకృష్ణ,సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 7న హైదరాబాద్ నందు ఎస్సి వర్గీకరణ అమలుకై లక్షల డప్పులు వేల గొంతులు మాదిగల భారీ సాంస్కృతిక ప్రదర్శన ర్యాలీ ఎల్బీ స్టేడియం నుండి పెద్ద అంబేద్కర్ విగ్రహం వరకు జరుగుతుందని తెలిపారు.మండలంలో ఉన్న యావత్ మాదిగ జాతి వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు,గ్రామ నాయకులు యువత తరితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ ప్రజలకు ఉపయోగపడేలా లేదు

**– జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**



భారతదేశంలో 2025 సంవత్సరానికి గాను ప్రవేశపెట్టిన బడ్జెట్ రాజకీయ బడ్జెట్ గానే ఉంది తప్పితే ప్రజలకు ఉపయోగపడేలా లేదని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఒక సమావేశంలో మాట్లాడుతూ.. బిజెపి ప్రభుత్వం 11 సంవత్సరాలుగా దేశాన్ని పరిపాలిస్తుంది ప్రతిసారి ప్రవేశపెట్టే బడ్జెట్ రాజకీయ కోణంలోనే ప్రవేశపెడుతున్నారు తప్పితే ప్రజలకు ఉపయోగపడే విధంగా సంస్కారాలు తీసుకురాలేకపోతున్నారు ఆనాడు నెహ్రూ కానుంచి మన్మోహన్ సింగ్ వరకే ప్రధానులుగా ఉన్నప్పుడు దేశ ఆర్థిక విధానం ఏంటి ఈనాడు దేశ ఆర్థిక విధానం ఎలా ఉన్నది అంటే ఈ దేశంలోని బిజెపి పరిపాలన విధానం రాజ్యాంగాన్ని కూని చేస్తూ ప్రజాస్వామ్యాన్ని కించపరుస్తూ అనేక సంస్కారాలు తీసుకొస్తుంది తస్మాత్ జాగ్రత్త మీ స్వలాభాల కోసం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజలకు ఉపయోగపడదు ప్రజలకు ఉపయోగపడే పనులు చేయమని ఈ సందర్భంగా తెలియజేస్తున్న ఈనాడు మీరు ప్రవేశపెట్టిన బడ్జెట్ లోని అంకెల గారడి తప్పితే మరి ఏమిటి ఆగపడట్లేదని ఇలాంటి బడ్జెట్ని ఈ దేశంలో ఎన్నడూ ప్రవేశపెట్టిన అట్టు చరిత్ర లేదు మీ పరిపాలన ఆ విధంగా కొనసాగుతుంది ఇప్పటికైనా ఆలోచించే ప్రజలకు ఏం కావాలో ప్రజలు ఏం కోరుకుంటున్నారో దేశ అభివృద్ధి ఎలా జరుగుతుందో దేశ ఆర్థిక వ్యవస్థ ఏ విధంగా చేస్తే బలపడుతుందో మేధావులతో సమావేశం నిర్వహించే బడ్జెట్ రూపొందించాలి కానీ ఆర్ఎస్ఎస్ భావజాలంతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే విధంగా బడ్జెట్ను రూపొందిస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరు దీని కచ్చితంగా ప్రజలు బుద్ధి చెప్తారు తస్మా జాగ్రత్త అని బిజెపి నాయకులకు ప్రధాన మంత్రికి ఆర్థిక మంత్రికి హెూం శాఖ మంత్రి కి ఈ సభ ముఖంగా హెచ్చరిస్తున్నాను తస్మాత్ జాగ్రత్త మీ ఆటలు కొనసాగు కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ ప్రజా పరిపాలన పార్టీ అధికారంలోకి వస్తది మీరు చేసిన తప్పులన్నిటిని వెలికి తీసే రోజు కచ్చితంగా వస్తదని తెలియజేస్తున్నానుఅని అన్నారు.

# జాంబవవారసులం గ్రూపు ఆర్థిక చేయూత

**-ప్రమాదవశాత్తు చనిపోయిన కొలికపోగు సోమయ్య కుటుంబానికి 75 వేలు ఆర్థిక సహాయం**

**-ఎందరికో సహాయం చేస్తూ మానవత్వం చాటుకుంటున్న "జాంబవవాసులం" గ్రూప్**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

ఆపదలో ఉన్నవారికి మేమున్నామంటూ సాయం చేస్తూ ఎందరికో బాసటగా నిలుస్తున్న జాంబవవారసులం గ్రూపు. ప్రమాదవశాత్తు మరణించిన సోమయ్య కుటుంబానికి శనివారం జాంబవ వారసులం గ్రూపు సభ్యులు తమ గ్రూపు సభ్యులు ద్వారా సేకరించిన 75 వేల రూపాయలను అందజేశారు. వివరాల్లోకెళితే... ఖమ్మం జిల్లా, కల్లూరు మండలం, ఎర్రబోయినపల్లి గ్రామానికి చెందిన కొలికపోగు సోమయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించటం జరిగింది. అతనికి భార్య, ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారు. సోమయ్య జాంబవవారసులం గ్రూపులో సభ్యుడుగా ఉండటంతో ఆ గ్రూపులోని సభ్యులు అందరూ కలిసి తలా కొంత జమచేయగా వచ్చిన 75,000 రూపాయలను కల్లూరు లోని యూనియన్ బ్యాంక్ లో సోమయ్య కూతురు కొలికపోగు శ్రీతపస్వి పేరు మీద ఫిక్సడ్ డిపాజిట్ చేయటం జరిగింది. అట్టి బాండ్ పేపర్ ను



శనివారం ఖమ్మంలోని సంఘ కార్యాలయంలో తహాశీల్దార్ కోట రవికుమార్ చేతులమీదుగా సోమయ్య కుటుంబసభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సోమయ్య కుటుంబ సభ్యులతో పాటు బొజ్జ గంగన్న, పేరెల్లి శ్రీను, కిన్నెర వెంకటేశ్వర్లు, తోటపల్లి జీవన్, కంచర్ల కర్నాకర్, కనకం సైదులు, మరికంటి కన్నారావు, కేదాస్ కృష్ణ, పెనుగూరి కోటేశ్వరరావు, ఆరెంపుల అంబేద్కర్, నెమలి కిషోర్, గురిజాల నరేష్, దాసరి చంద్రశేఖర్, తోళ్ల శ్రీను, పరిమల రాము, కోట జగదీష్, కాంపాటి ప్రభుదాస్, బాలమర్తి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పంట నమోదు సమగ్రంగా ఉండాలి

**-జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య**

**-డిజిటల్ క్రాఫ్ట్ బుకింగ్ విధానాన్ని పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

పంట నమోదు సమగ్రంగా ఉండాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య అన్నారు. రఘునాధపాలెం మండలం వి వెంకటాయపాలెం క్లస్టర్ గణేశ్వరం గ్రామంలో శనివారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య డిజిటల్ క్రాఫ్ట్ బుకింగ్ విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామస్థాయిలో, క్లస్టర్ స్థాయిలో పంటల నమోదు సమగ్రంగా ఉండాలని వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, రైతులు పండించిన పంటలు విక్రయాలకు ఈ పంట నమోదు కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక యాప్ ద్వారా డిజిటల్ క్రాప్ నమోదు ఎలా నమోదు చేస్తుందన్నది పరిశీలించారు. అనంతరం రైతులు సాగు చేసిన పెసర, మొక్కజొన్న పంటలను ఆయన ఏఈఓ శిరిణ్మయితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. మొక్కజొన్న పై కత్తెర పురుగు నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏవో టెక్నికల్ పవన్, ప్రత్యూష, ఏఈవో శిరిణ్మయి, రైతులు పాల్గొన్నారు.





## ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో

# ఘనంగా మార్కండేయ స్వామి జయంతి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



త్రీ టౌన్ ప్రాంతంలో గల రంగనాయకుల గుట్ట నందు మార్కండేయ స్వామి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు కమర్తపు మురళి , ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘం గౌరవాధ్యక్షులు బొమ్మ రాజేశ్వరరావు లు పాల్గొన్నారు . ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ మార్కండేయ స్వామి జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని మనందరం సమాజానికి ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమాలు చేయాలని ఐకమత్యంతో ముందుకు సాగాలని వచ్చే సంవత్సరం వరకు మార్కండేయ స్వామి గుడి నిర్మాణం చేయటానికి కృషి చేస్తానని తెలిపారు . ఈ కార్యక్రమంలో 34వ డివిజన్ కార్పొరేటర్ రుద్రగానీ ఉపేందర్ , ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు పెండెం జనార్ధన్ , బండారు శ్రీనివాసరావు , రిటైర్డ్ ఉద్యోగ విభాగ అధ్యక్ష కార్యదర్శులు దుస్సా సత్యనారాయణ , పిల్లలు మరి కొండలరావు , యువజన విభాగా అధ్యక్ష కార్యదర్శులు పులిపాటి సంపత్ కుమార్ , చందా వీరభద్రం , రచ్చ శీను , మహిళా విభాగ అధ్యక్ష కార్యదర్శులు గడ్డం సునీత , వింజమూరు సంధ్యారాణి , పెంటి వెంకటేశ్వర్లు , పంతంగి అశోక్ , మరిపల్లి భాస్కర్ , భాను , మేక భీమయ్య మరియు భక్తులు అధిక సంఖలో పాల్గొన్నారు .

## ఉచిత కంప్యూటర్ శిక్షణ సద్వినియోగం చేసుకోండి

# కుతుంబాక సునీల్ కుమార్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి





ఖమ్మం నగరంలోని విట్స్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ నందు సమర్థానం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ పి.జి.డి.సి.ఎ కోర్స్ ద్వితీయ బ్యాచ్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు . 25 మంది మహిళలకు కంప్యూటర్ కోర్స్ నందు ఉచితంగా శిక్షణను ఇచ్చి ఉద్యోగ అవకాశం కల్పించనున్నారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాయత్రి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపాల్ కుతుంబాక సునీల్ కుమార్ , సమర్తానం ట్రస్ట్ తెలంగాణ రాష్ట్ర కో.ఆర్డినేటర్ నల్లపు శ్రావణ్ కుమార్ లు పాల్గొని ప్రసంగించారు . ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో కంప్యూటర్ విద్య చాలా అవసరమని కమ్యూనికేషన్ స్కిల్స్ ఉన్నవారికే మల్టీ నేషనల్ కంపెనీ లో ఉద్యోగ అవకాశాలు దక్కుతాయని అన్నారు . రానున్న రోజుల్లో విదేశాలకు వెళ్ళవలసిన అవసరం లేదని పట్టుదల , కృషితో పాటు కష్టపడగలిగే వారికి మన రాష్ట్రంలోనే ఉద్యోగ అవకాశాలు ఉంటాయన్నారు . ఈ సందర్భంగా నల్లపు శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ మొదటి బ్యాచ్ లో 50% మంది ఉద్యోగంలో చేరడం జరిగిందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో మంచి స్థానంలో ఉండాలని మహిళలు దీనిలో తక్కువ కాదు అని నిరూపించాలని ఆశించారు . అనంతరం విద్యార్థులకు బ్యాగులు, మెటీరియల్, నోట్స్ లు ఉచితంగా అందించారు . ఈ కార్క్రమంలో తెలంగాణ గ్రాడుయేట్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు కోడిరెక్క ఉమా శంకర్ , కోశాధికారి అవులూరి సౌమ్య , సీనియర్ అధ్యాపకులు సారిక ఉపేందర్ , వెర్సటైల్ ఐటి సొల్యూషన్స్ మేనేజర్ కల్లెపు అఖిల , సభ్యులు జర్పుల సురేష్ విద్యార్డులు తదితరులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ అత్యవసర సమావేశం




కల్లూరు ఫిబ్రవరి 01(ప్రజా జ్యోతి):

మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల అత్యవసర సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ దేవి,ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్ రావు మాట్లాడుతూ సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య చేసిన అసత్య ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఉద్యోగులను బెదిరిస్తున్నారని,బదిలీలు చేస్తున్నారని,డీ టాక్స్ అనే పలు ఆరోపణలు చేయడం తగదని వారు హితవు పలికారు.వారు నియోజకవర్గ అభివృద్ధి కోసం పని చేస్తున్నారని ప్రజలకు సేవ చేయటమే వారికి తెలుసని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ లక్కినేని కృష్ణ, ఏనుగు సత్యంబాబు, భాగం ప్రభాకర్, తక్కెళ్ళపాటి దుర్గాప్రసాద్, దేవరపల్లి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ మోహన్ నాయక్, పెద్దబోయిన శ్రీనివాసరావు, ప్రసాద్ నాయక్, నోటి కృష్ణారెడ్డి, మట్ట రామకృష్ణ, ఆలకుంట నరసింహారావు, నల్లగట్ల కిషోర్, దామాల రాజు, బైర్ల కాంతారావు, తోట సుబ్బారావు విజయ రావు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# నిర్మలమ్మది సంపన్నుల బడ్జెట్

**-ఉపాధి, వ్యవసాయ రంగాల పట్ల ఉదాసీనత**

**-సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2025 - 26 కేంద్ర బడ్జెట్ సంపన్నుల బడ్జెట్ అని నిర్మలా సీతారామన్ మరోసారి ధనిక, కార్పొరేట్ వర్గాలకు కొమ్ముకాశారని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు ఆరోపించారు. అంకెల గారడీ చేసిందని ఆయన తెలిపారు. కేంద్ర బడ్జెట్పై స్పందిస్తూ శనివారం పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. దేశంలో నిరుద్యోగం పెరిగి ఉపాధి లేక యువత దేశానికి భారమవుతున్న దశలో ఉపాధి రంగాలను పూర్తిగా విస్మరించారని ఆయన తెలిపారు. 11 ఏళ్ల బిజెపి పాలనలో నిరుద్యోగం గననీయంగా పెరిగిందని పెరిగిన నిరుద్యోగానికి తగిన రీతిలో ఉపాధి కల్పన లేదన్నారు. అసలు ఉపాధి కల్పన ఊసెత్తలేదని ఆయన ఆరోపించారు. ఇప్పటికీ దేశంలో 50 శాతానికి పైబడి వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని అటువంటి వ్యవసాయ రంగం పట్ల ఉదాసీన వైఖరి అవలంభించారన్నారు. ప్రతి బడ్జెట్లోనూ వ్యవసాయ రంగానికి కేటాయింపులు జరపడం దానిని ఖర్చు చేయకపోవడం అలవాటుగా, బిజెపికి అనవాయితీగా వస్తుందన్నారు. దేశంలో పెరుగుతున్న ఆర్థిక అసమానతలను నిలువరించే ఏ చర్య బడ్జెట్లో లేదని ఇది సంపన్నులను మరింత సంపన్నులుగా పేదవాడిని మరింత పేదవానిగా మార్చే బడ్జెట్ అని హేమంతరావు స్పష్టం చేశారు. సంక్షేమ పథకాలు, ఆరోగ్యం, విద్య, వైద్యం, గ్రామీణ పేదలకు అవసరమైన గ్రామీణ ఉపాధి హామీ పథకం మొదలైన వాటికి నామ మాత్రపు కేటాయింపులు చేశారని ఆరోపించారు. బీమా రంగంలో నూరు శాతం ఎఫ్ డి ఐలను ఆహ్వానించడం ద్వారా ప్రైవేటు రంగానికి మోడీ సర్కార్ తలొగ్గినట్లు అయిందని దీనితో పబ్లిక్ సెక్టార్ పూర్తిగా దెబ్బతింటుందని ఆయన తెలిపారు. ధరల నియంత్రణకు సంబంధించి ఎటువంటి చర్యలు తీసుకోలేదని దీనితో పేదలు మరింత ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు. తెలంగాణ పట్ల రాజకీయ వివక్ష ప్రదర్శించారని హేమంతరావు తెలిపారు. ఒక రాష్ట్రంగా పరిగణించకుండా కక్ష సాధింపు ధోరణిని అవలంభించారని ఇది కేవలం బిజెపి రాజకీయ అవసరాలు, మోడీ అనియయుల కోసం ప్రవేశపెట్టిన బడ్జెట్ అని హేమంతరావు తెలిపారు.

## కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

సత్తుపల్లి ఫిబ్రవరి 1 ప్రజా జ్యోతి.



కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన పట్టణంలోని పుల్లారెడ్డి వీధిలో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం తూర్పుగోదావరి జిల్లా రామచంద్రపురం మండలం చెల్లూరు గ్రామానికి చెందిన నేల చిన్నరాజు (45) అద్దెకు నివాసం ఉంటున్నాడు. ఆయన శ్రీ సర్వరాయ షుగర్స్ కంపెనీలో మిషన్ ఆపరేటర్ గా పని చేస్తున్నాడు. ఇటీవల కుటుంబంలో కలహాలు రావటంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించగా, పట్టణ ఎస్ఐ కవిత సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు.

## అంగన్‌వాడీ కి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీపి కబురు




ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఆయాలు టీచర్లుగా ప్రమోట్ అయ్యేందుకు ఛాన్స్ ఇచ్చింది. ఇప్పటి వరకు ఇంటర్ విద్య తప్పనిసరి అన్న నిబంధనను రేవంత్ ప్రభుత్వం సడలించింది. 2022 ఆగస్టు 1కి ముందు ఆయాలుగా నియమితులైన వారు పదో అర్హతతో టీచర్లుగా ప్రమోట్ అయ్యేందుకు ఛాన్స్ కల్పించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. పదేళ్ల సర్వీస్‌తో పాటు 45 ఏళ్ల లోపు వయసున్న ఆయాలకు ప్రమోషన్ వర్తించనుంది. ప్రభుత్వ నిర్ణయంపై ఆయాలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## భారతదేశానికి శుభవార్త మరియు గర్వం

ప్రతినిధి ప్రజాజ్యోతి



అమెరికాలో బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఏప్రిల్ 14న ప్రపంచ విద్యా దినోత్సవాన్ని ప్రకటించారు. ఇందుకు అమెరికాకు ప్రత్యేక ధన్యవాదాలు. ఈ సందేశాన్ని వీలైనంత వరకు వ్యాప్తి చేయండి. బాబాసాహెబ్ అంబేద్కర్ భారతదేశానికి ఇచ్చిన రెండవ గొప్ప గౌరవం

# మలబార్ గోల్డ్ లో "బ్రైడల్ జువెలరీ షో"

**-10 రోజులపాటు ప్రత్యేక ప్రదర్శన**
**-భారీగా తగ్గింపు ధరలు**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి





ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న, అతిపెద్ద బంగారు నగల రిటైల్ వ్యాపార సంస్థల్లో ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్, తమ "బ్రైడల్ జ్యువెలరీ షో"ని మలబార్ గోల్డ్ & డైమండ్స్, ఖమ్మం షోరూంలో ప్రారంభించారు. ఈ "బ్రైడల్ జ్యువెలరీ షో 01 ఫిబ్రవరి నుండి 10 ఫిబ్రవరి, 2025 వరకు కొనసాగుతుంది. భిన్న ప్రాంతాలు, విభిన్న సంస్కృతులు, సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ నవ వధువుల కోసం కళాత్మకంగా రూపొందించిన ఆభరణాలు ప్రదర్శించబడతాయి. కొత్త పెళ్లికూతురి అందచందాల నుండి పొందిన ప్రేరణతో విస్మయపరిచే ఆభరణాల సేకరణలను ఈ ప్రచారంలో భాగంగా ప్రదర్శిస్తోంది మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్. అంతే కాకుండా, మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఇతర బ్రాండ్లు అయిన భారతీయ వారసత్వ ఆభరణాలు, హస్తకళారూపాల ఆభరణాల బ్రాండ్ 'డివైన్', వజ్రాభరణాల బ్రాండ్ 'మైన్', అన్ కట్ వజ్రాభరణాల బ్రాండ్ 'ఎరా' మొదలైనవి కూడా ఈ ప్రచారంలో చోటుచేసుకున్నాయి. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వన్ ఇండియా వన్ గోల్డ్ రేట్ అనే ప్రచారం ప్రారంభించింది ఇందులో భాగంగా భారత దేశ వ్యాప్తంగా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూములలో ఒకే ఉత్తమమైన ధర వినియోగదారులకి అందించడం జరుగుతుంది. అని నిర్వాహకులు తెలియజేసారు . షోరూం మేనేజర్ ఎర్రబోయిన రామారావు, స్టోర్ హెడ్ ఎం విష్ణు మాట్లాడుతూ.. ఈ ప్రత్యేక ఆఫర్లో దాదాపు 25% తగ్గింపు ధరలతో బ్రైడల్ జువెలరీ షోలో అమ్మకాలు సాగిస్తామన్నారు. బ్యూటిషన్ ప్రియాంక, బ్యాంకు ఉద్యోగిని సౌజన్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ రంగానీ నిర్వీర్యం చేసి,డిల్లీ,బీహార్ ఎన్నికల కోసం పెట్టిన ప్రజా వ్యతిరేక బడ్జెట్

**-సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు నున్న.నాగేశ్వరరావు**
**-సిపిఎం ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో బిజెపి,మోడీ దిష్టిబొమ్మ దహనం.**

ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ ప్రభుత్వ రంగాలను పూర్తిగా నిర్వీర్యం చేసి,పేద ప్రజలపై తీవ్ర భారాలు మోపి కార్పొరేట్లకు అనుకూలంగా కేవలం ఢిల్లీ, బీహార్ ఎన్నికలలో లబ్ధి పొందేందుకు,తెలంగాణకు ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ఎలాంటి కేటాయింపులు లేకుండా పెట్టిన ప్రజా వ్యతిరేక బడ్జెట్ అన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు నున్న.నాగేశ్వరరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ, మోడీ ప్రవేశపెట్టిన ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్ నీ వ్యతిరేకిస్తూ సిపిఎం ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సుందరయ్య భవన్ నుండి సరిత క్లినిక్ సెంటర్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించి అనంతరం బిజెపి,మోడీ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది.సిపిఎం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్ అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు నున్న.నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ లో ప్రజలకు అతి ముఖ్యమైన విద్య రంగానికి,వైద్య రంగానికి, ఉద్యోగాల కల్పనకు కావాల్సిన అధిక నిధులను కేటాయించలేదని,యల్.ఐ.సి లాంటి అనేక భీమా రంగ ప్రభుత్వ సంస్థలను పూర్తిగా నిర్వీర్యం చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే ప్రభుత్వ రంగ సంస్థలలో విదేశీ, కార్పొరేట్ పెట్టుబడులను పెట్టే విధంగా రూపకల్పన చేశారని,బడ్జెట్ లో ముఖ్యంగా నిత్యవసర,పెట్రోల్,డిజిల్ ధరలను పెంచి పేద ప్రజలపై తీవ్ర భారాలను మోప్పరని,బడ్జెట్ కార్పొరేట్లకు అనుకూలంగా ఉందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.కేవలం త్వరలో జరగబోవే డిల్లీ, బీహార్ ఎన్నికలలో బడ్జెట్ లో ఎక్కువ నిధులు కేటాయించి ఎన్నికలలో దొడ్డి దారిలో గెలవాలని పెట్టిన బడ్జెట్ లాగా ఉందని,బీజేపీ,యన్.డి.ఏ పాలిత రాష్ట్రాలకు మాత్రమే ఎక్కువ నిధులు కేటాయించారని,తెలంగాణకు తీవ్ర అధిక నిధులు కేటాయించలేదని ఆయన అన్నారు.బడ్జెట్ లో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు అనేక ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుకు కానీ, యూనివర్సిటీ ఏర్పాటుకు కానీ,భద్రాచలం కొవ్వూరు రైల్వే లైన్ కి,ప్రాజెక్టుల,పరిశ్రమల స్థాపనకు కానీ అసలు నిధులు కేటాయించకపోవడంతో తీవ్ర అన్యాయం చేశారని ఆయన ఆరోపించారు.వెంటనే కేంద్ర బడ్జెట్ నీ సవరించాలని లేనియెడల దేశ రాష్ట్ర వ్యాప్తంగా సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కళ్యాణం.వెంకటేశ్వరరావు,జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాధినేని.రమేష్, యర్రా.శ్రీనివాసరావు,జిల్లా కమిటీ సభ్యులు మెరుగు.సత్యనారాయణ, యం.ఏ.జబ్బార్,దొంగల.తిరుపతిరావు, షేక్.మీరా,పిన్నిటీ.రమ్య, తాల్లపల్లి.కృష్ణ,సుధాకర్, త్రి టౌన్ కార్యదర్శి భూక్యా.శ్రీను, టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల.సుదర్శన్, వన్ టౌన్ కార్యదర్శి షేక్.నాగుల్ మీరా, అర్బన్ మండల కార్యదర్శి బత్తుల.ఉపేందర్ , జిల్లా నాయకులు నైమునిస.బేగం, అమరావతి, కుమారి, చింతల.రమేష్, టీ.ప్రవీణ్, సదానందం, పి.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు ఆర్థిక బలోపేతమైనప్పుడే నిజమైన అభివృద్ధి

**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 1, ప్రజా జ్యోతి :**

తిరుమలాయపాలెం మండల పిండిప్రోలు గ్రామం ఎంఎల్ పార్టీ కార్యాలయం భవనంలో మండలానికి చెందిన దివ్యాంగులకు ఎస్ ఆర్ డి ఎస్ ఎనేబుల్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగులకు స్వయం ఉపాధి శిక్షణ పై అవగాహన సదస్సు, మార్గదర్శక సూచనలిస్తూ సమావేశం నిర్వహించారని సంస్థ ప్రతినిధి గడ్డం రాంబాబు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కమ్మకొమ్మటి నాగేశ్వరరావు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంద పార్టీ ఖమ్మం జిల్లా నాయకులు పాల్గొని మాట్లాడుతూ మండలంలోని దివ్యాంగులందరూ ఆర్థికంగా బలోపేతం అవ్వాలని అందుకు మా యొక్క సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని తెలిపారు నేను ప్రత్యేకంగా దివ్యాంగులకు వారి సమస్యలు పరిష్కారానికి ప్రథమ స్థానాన్ని ఇస్తామన్నారు దివ్యాంగులు ఆర్థికంగా బలోపేతం అవ్వడానికి మా వంతు కృషి మేము చేస్తాము అన్నారు అదేవిధంగా ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం మండలం వికలాంగుల అధ్యక్షులు దైద వినోద్ పాల్గొని మాట్లాడుతూ దివ్యాంగులకు సొంతంగా వ్యాపారాలు చేసుకొనుటకు నైపుణ్య శిక్షణ ఇచ్చి దివ్యాంగులు వాళ్ల కాళ్ళ మీద వాళ్ళు నిలబడే విధంగా కృషి చేయడం చాలా సంతోషకరమైన విషయం దానికి మా మండలంలో ఉన్న వారికి అవకాశం రావడం మేము అదృష్టంగా భావిస్తున్నాము. ఈ



యొక్క అవకాశాన్ని దివ్యాంగులందరూ ఉపయోగించుకోవాలని కోరారు అదేవిధంగా ఈ కార్యక్రమంలో ఎస్బిఐ ఆర్ఎస్ ఈటిఐ సీనియర్ ఫ్యాకల్టీ వహీద్ పాషా అర్హత కలిగిన 35 మంది నీ ఎంపిక చేసి ఎస్బిఐ ఆర్ఎస్ ఈటిఐ ద్వారా పది రోజులు వ్యాపార అభివృద్ధి నైపుణ్యత పై శిక్షణ ఇవ్వబడుతుందని అనంతరం సర్టిఫికెట్ జారీ చేస్తామని తెలిపారు మండలానికి చెందిన దివ్యాంగులు సుమారు 60 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆర్ డి ఎస్ ప్రతినిధి ధరావత్ జానకి, సాయి కిరణ్, తెలిపారు ఎనేబుల్ కమిటీ ప్రతినిధులు సైదాబీ, మాధవి, దివ్యాంగులు పాల్గొన్నారు.

---

# ఎస్.ఎస్.ఎ ఉద్యోగులకు ఇచ్చిన హామీలకు ఉత్తర్వులు ఇవ్వాలి

**-టి.రాంకోటి,టి.పి.టి.ఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్.**

**పాలేరు ఫిబ్రవరి, 01 ప్రజా జ్యోతి**

ఎస్ఎస్.ఎ ఉద్యోగులు గత నెలలో 28 రోజులు సమ్మె చేసిన నేపథ్యంలో వారి సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం హామీ ఇచ్చిన తర్వాత వారు సమ్మెను విరమించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలకు వెంటనే ఉత్తర్వులు ఇవ్వాలని జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ రా%శీ%కోటి డిమాండ్ చేశారు. శనివారం కూసుమంచి మండల కమిటీ సభ్యులు స్థానిక కేజీబీవీని సందర్శించిన సందర్భంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎస్.ఎస్.ఎ ఉద్యోగుల సమ్మె కాలానికి జీతం చెల్లించాలని, రెగ్యులర్ ఉపాధ్యాయులకు ఇచ్చే సెలవు నిబంధనలను వారికి వర్తింపచేయాలని, కేజీబీవీ ఉద్యోగులకు నైట్ డ్యూటీ నుండి మినహాయించాలని కోరారు. 317లో జిల్లాకు వచ్చిన 36 మంది స్పౌజ్ మరియు 45 మంది పరస్పర బదిలీలో వచ్చిన ఉపాధ్యాయులకు కౌన్సెలింగ్ నిర్వహించకుండా ఆలస్యం చేస్తున్నారని, ఈ మధ్యకాలంలో జరిగిన ప్రమోషన్లలో రివర్సన్ లో వచ్చిన ఉపాధ్యాయులకు నిబంధనలకు విరుద్ధంగా 17 శాతం హెచ్.ఆర్.ఎ ప్లేస్ లో పోస్టులు



కేటాయించిన జిల్లా జిల్లా విద్యాశాఖ అధికారి పై టీపిటిఎఫ్ జిల్లా శాఖ పై అధికారులకు ఫిర్యాదు చేసి ఉన్నది. జిల్లా విద్యాశాఖలో జరుగుతున్న అక్రమాలపై విచారణ జరిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యాకయ్య, భద్రు నాయకులు నరసింహారావు,సతీష్ రాజు,మదనాచారీ,శంకర్, స్వరూప,ఉపేందర్,దేవ్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

---

# తెలంగాణపై కేంద్రం వివక్ష చూపింది

**-రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్..రాయల. నాగేశ్వరరావు**

**పాలేరు ఫిబ్రవరి 1 ప్రజా జ్యోతి**

కేంద్ర బడ్జెట్?లో తెలంగాణ రాష్ట్రం పట్ల కక్ష పూరితంగా వ్యవహరించారని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు అన్నారు..కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్?పై స్పందించారు.ఈ సందర్భంగా కేంద్రప్రభుత్వంపై కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్రం ఆలోచన చేయడం లేదన్నారు.తెలంగాణపై కేంద్రం వివక్ష చూపిందన్నారు.ఈ సందర్భంగా కేంద్రప్రభుత్వంపై కీలక వ్యాఖ్యలు చేశారు.తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్రం ఆలోచన చేయడం లేదన్నారు..బీహార్,ఆంధ్రకి తప్ప ఎవరిని పట్టించుకోలేదన్నారు. ఇది కుర్చీ కాపాడుకోవడం కోసం పెట్టిన బడ్జెట్ లాగా ఉందన్నారు. ఏపీలో పోలవరం నిర్మాణనికి వేల కోట్లు ఇస్తామంటున్న కేంద్రప్రభుత్వం.. తమ ప్రాజెక్టులకు ఎందుకు నిధులు ఇవ్వరని ప్రశ్నించారు.కేంద్రంతో ఫ్రెండ్లి?గా ఉండటం తమ చేతగాని తనం కాదన్నారు..వివక్ష లేకుండా తమ రాష్ట్రానికి రావల్సిన నిధులు కేటాయించాలన్నారు.కేంద్ర బడ్జెట్?లో తెలంగాణ అనే పదాన్ని నిషేధించినట్టు కనిపిస్తోందన్నారు. మొదటి నుండే ప్రధాని తెలంగాణ పట్ల వ్యతిరేకత చూపిస్తున్నారని ఆరోపించారు.ఆంధ్రాకు మాత్రం అన్ని విధాలుగా నిధులు ఇచ్చారని తెలిపారు. అయితే దానికి తాము ఎలాంటి విమర్శలు



చేయడంలేదన్నారు. అదే సందర్భంగా పునర్విభజన చట్టంలో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని మాత్రం అన్యాయం చేస్తున్నారని విమర్శించారు.మద్దతు ఇచ్చే పార్టీలతో లాలూచీ పడిన బడ్జెట్ ఇది అని విమర్శించారు.తెలంగాణకు నిధులు కేటాయింపులో పూర్తిగా విఫలం అయినందుకు కేంద్రమంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి రాజీనామా చేయాలన్నారు. రాష్ట్రానికి నిధులు తేనప్పుడు 8మంది బీజేపీ ఎంపీలు ఎందుకు ఉన్నట్లు అని ప్రశ్నించారు. బడ్జెట్?ను మరోసారి సవరించి తెలంగాణకు నిధులు విడుదల చేయాలన్నారు.

---

# ఆడపిల్ల పుడితే రూ.5 వేలు.

**-ఇలాంటి 14 హామీలతో సర్పంచ్ అభ్యర్థి భారీ మేనిఫెస్టో**



**పాలేరు ఫిబ్రవరి 01 ప్రజా జ్యోతి**

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు ప్రధానపార్టీలకు ప్రతిష్టాత్మకం కాబోతున్నాయి. ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆశావాహులు సిద్ధమవుతున్నారు. తొందరపడి ఓ కోయిల ముందే కూసింది అన్నట్లుగా ఒక్కసారి అవకాశం ఇవ్వండి.. గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానంటూ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేస్తున్నారు.రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు ఒకవైపు ప్రభుత్వం కసరత్తు చేస్తుండగానే.. మరోవైపు ఆశావాహులు కూడా సిద్ధమవుతున్నారు. అర్థ, అంగ బలంతోపాటు ఎన్నికల్లో ఇచ్చే హామీలపై కూడా ఆశావాహులు క్లారిటీగా ఉన్నారు. అయితే స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం ఎలాంటి నోటిఫికేషన్ ఇవ్వకున్నా.. కొందరు అప్పుడే ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేస్తున్నారు. పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండల కేంద్రానికి చెందిన బారి వీరభద్రం కు రాజకీయాలపై ఆసక్తి ఎక్కువ. దీంతో సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆయన సిద్ధమవుతున్నారు.ఒక్కసారి అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని బారి వీరభద్రం గ్రామంలో మహాశివరాత్రి శుభకాంక్షలు తెలుపుతూ బ్యానర్లు ఏర్పాటు చేస్తున్నారు. తాను సర్పంచ్ గా గెలిపిస్తే ఏ పనులు చేస్తానో తెలియజేస్తూ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేశారు. గ్రామ పంచాయితీలో గ్రామ ప్రజలందరికీ త్రాగునీరు ఉచిత సౌకర్యాన్ని కల్పిస్తామని, కులాలకు అతీతంగా దహన సంస్కారాల కోసం అవసరమయ్యే ఫ్రీజర్ బాక్స్, వైకుంఠ రథం, ఉచితంగా అందజేస్తామని హామీ ఇస్తున్నారు. ఎవరైనా చనిపోతే మృతుని కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయం, కుటుంబంలో ఆడపిల్ల జన్మిస్తే రూ.5000 ఆర్థిక సహాయం ఇస్తామంటూ పెద్ద పెద్ద హామీలతో ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేశారు.గ్రామంలో అన్ని కులాలకు కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేస్తామని, నిరుద్యోగ ఆడపడుచుల కోసం 30 కుట్టుమిషన్ల ట్రైనింగ్ టైలరింగ్ ట్రైనింగ్ సెంటర్ ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. గ్రామంలో అండర్ డ్రైనేజ్, సీసీ రోడ్లు, గ్రామంలో బస్తీ దావాఖాన, గ్రంథాలయం ఏర్పాటు వంటి 14 హామీలతో కూడిన ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేశారు. తనను గెలిపిస్తే ఇచ్చిన హామీలను నెరవేర్చు పారదర్శక పాలన అందిస్తానని బారి వీరభద్రం చెబుతున్నారు.

# శ్రీ లింగమంతుల స్వామి జాతర మొదటి ఘట్టం

**ఫిబ్రవరి, 01 ప్రజా జ్యోతి**

పెద్దగట్టు (గొల్లగట్టు) శ్రీ లింగమంతుల స్వామి జాతర మొదటి ఘట్టం దేవరపెట్టేకు



ఘనంగా స్వాగతం పలికిన పిసిసి సభ్యులు,పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి గారు, చైర్మన్ పోలేబొయిన నర్సయ్య యాదవ్ గారు, పాలక మండలి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, యాదవ సోదరులు పాల్గొన్నారు.

# రాజకీయనాయకులు పార్టీ మారితే రాజీనామా చేయాల్సిందే

**- కేరళ హైకోర్టు తీర్పు.**




**ఫిబ్రవరి 01(ప్రజా జ్యోతి):**

నేడు రాజకీయ నాయకులు పార్టీలు ఫిరాయింపులకు పాల్పడడం సర్వసాధారణ విషయమే అయిపోయింది. స్వలాభం కోసమో, కేసుల నుంచి బయటపడటం కోసమో లేదా ఇతర కారణాల వల్లనో పార్టీలు మారుతుంటారు. ఈ పార్టీ ఫిరాయింపులపై కేరళ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. పార్టీ మారాలనుకునే ప్రజాప్రతినిధులు ముందుగా పదవికి రాజీనామా చేయాలని%ా% రాజీనామా చేసిన తర్వాత నిర్వహించే ఎన్నికల్లో గెలిచి చూపించాలని వ్యాఖ్యానించింది. అప్పుడే ప్రజాస్వామ్యానికి అసలైన అర్థం ఉంటుందని తెలిపింది. ప్రజల మద్దతుతో ఒక పార్టీ నుంచి గెలిచి మరో పార్టీలోకి మారినప్పటికీ%ా% పదవికి రాజీనామా చేయకపోవడం ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును అవమానించడమే అవుతుందని హైకోర్టు వ్యాఖ్యానించింది. పార్టీ ఫిరాయింపుదారులను గెలిపించాలో? లేక ఓడించాలో? ప్రజలకు బాగా తెలుసని చెప్పింది. ప్రజాస్వామ్యానికి ఉన్న గౌరవం ఇదేనని తెలిపింది. ఓ కేసు విచారణ సందర్భంగా జస్టిస్ పీవీ కున్హికృష్ణన్ ధర్మాసనం ఈ సందర్భంగా వ్యాఖ్యలు పేర్కొంది.

# నలుగురిలో అనప్పుడు అట్రాసిటీ చట్టం వర్తించదు

**-కావాలనే.. అందరి ఎదుటా అవమానించే ఉద్దేశంతో దూషిస్తేనే ఆ చట్టం వర్తిస్తుంది... సర్వోన్నత న్యాయస్థానం స్పష్టీకరణ**

**ఫిబ్రవరి 01(ప్రజా జ్యోతి):**

అవమానించే ఉద్దేశంతో అందరి ఎదుటా కులం పేరుతో దూషించనప్పుడు ఎస్సీ, ఎస్టీ వేధింపుల నిరోధక చట్టం కింద కేసు పెట్టడం కుదరదంటూ.. తమిళనాడుకు చెందిన ఒకవ్యక్తిపై దాఖలైన కేసును సుప్రీంకోర్టు శుక్రవారం కొట్టివేసింది. ఆ చట్టంలోని సెక్షన్ 3(1)(ఆర్), సెక్షన్ 3(1)(ఎస్) ప్రకారం.. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన వ్యక్తులను అవమానించడమే లక్ష్యంగా అందరి ముందూ కావాలని దూషిస్తేనే దాన్ని బహిరంగంగా జరిగిన ఘటనగా భావించాలని.. నాలుగు గోడల మధ్య ఒక కార్యాలయంలో జరిగిన ఘటనను ఈ సెక్షన్ల కింద నేరంగా పరిగణించలేమని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ మాహిసతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. తమిళనాడుకు చెందిన ఓ వ్యక్తి చేసిన అప్పీలుపై ఈ నిర్ణయాన్ని వెలువరించింది. భూమి పట్టాలో పేరు చేర్పుపై తన తండ్రి ఇచ్చిన దరఖాస్తు పరిస్థితి గురించి తెలుసుకునేందుకు ఆ వ్యక్తి 2021 సెప్టెంబరులో స్థానిక రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కార్యాలయానికి వెళ్లారు. వివరాలు అడిగే క్రమంలో వారిద్దరి మధ్య మాటా మాటా పెరిగింది. ఆ సమయంలో అతడు తన కులం గురించి ప్రస్తావించి.. "నీలాంటివాళ్లని ప్రభుత్వ ఉద్యోగాల్లో నియమిస్తే మీరు ఇలాగే చేస్తారు" అన్నాడని.. కులం పేరుతో దూషించి, అసభ్యకరమైన పదజాలంతో అవమానించడని పేర్కొంటూ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఆ వ్యక్తిపై కేసు నమోదు చేశారు. దీనిపై తిరుచిరాపల్లి కోర్టులో కేసు నడిచింది. తనపై నమోదైన కేసు కొట్టివేయాలని కోరుతూ నిందితుడు హైకోర్టును ఆశ్రయించగా అక్కడ నిరాశ ఎదురయింది. దాంతో ఆయన సుప్రీంకోర్టులో అప్పీలు చేశారు. ఈ కేసును విచారించిన ధర్మాసనం.. "ఎఫ్ఐఆర్ ప్రకారం కూడా ఆ ఘటన బాధితుడి కార్యాలయంలోనే, నాలుగు గోడల మధ్యనే జరిగింది. ఈ ఘటన జరిగిన తర్వాతే.. ఆయన సహోద్యోగులు అక్కడికి వచ్చారు. కాబట్టి ఎస్సీ, ఎస్టీ యాక్ట్‌లోని సెక్షన్ 3(1)(ఆర్), సెక్షన్ 3(1)(ఎస్) ఈ కేసులో వర్తించవు" అని ధర్మాసనం స్పష్టం చేసింది. దీనిపై మద్రాస్ హైకోర్టు మదురై బెంచ్ ఇచ్చిన తీర్పును తోసిపుచ్చింది. ఈ కేసుకు సంబంధించి దాఖలు చేసిన చార్జ్‌షీట్‌ను కొట్టివేసింది.

## సిపిఎం నేత,మాజీ సర్పంచ్ మట్టూరి భద్రయ్య మృతి పట్ల

# మాజీ ఎమ్మెల్యే సండ్ర తీవ్ర సంతాపం

**-ఎర్ర జెండాతో మమేకమై విలువలతో కూడిన వారి జీవిత గమనాన్ని కొనియాడిన : మాజీ ఎమ్మెల్యే సండ్ర**

**-బి అర్ ఎస్ మండల పార్టీ తీవ్ర సంతాపం**



**కల్లూరు ఫిబ్రవరి 01(ప్రజా జ్యోతి):**

కల్లూరు మండలం,లింగాల గ్రామానికి చెందిన ప్రముఖ సిపిఎం నేత,వైబి పల్లి,లింగాల గ్రామాల ఉమ్మడి పంచాయతీ మాజీ సర్పంచ్,సీనియర్ నాయకులు మట్టూరు భద్రయ్య (80),గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ వారి నివాస గృహంలో శనివారం మృతి చెందారు.విషియం చరవాణి ద్వారా తెలుసుకున్న సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్య,మట్టూరు భద్రయ్య మృతి పట్ల తీవ్ర సంతాపం,కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా భద్రయ్య సిపిఎం పార్టీలో ఒక నిబద్ధత గల నాయకుడిగా,ప్రజల మనిషిగా సాగిన తన జీవిత కాలాన్ని గుర్తు చేసుకుంటూ కొనియాడారు.వారి మృతి సిపిఎం పార్టీతో పాటు ఆత్మీయులకు తీరని లోటని విచారం వ్యక్తం చేశారు.సంతాపం తెలిపిన వారిలో బిఅర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు,మాజీ జెడ్పిటిసి కట్టా అజయ్ కుమార్,మాజీ ఎంపీపీ బీరవల్లి రఘు,మాజీ రైసస మండల కన్వీనర్ సీనియర్ నాయకులు డా లక్కినేని రఘు,మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ కాటంనేని వెంకటేశ్వరరావు, డిసిసిబి డైరెక్టర్ బోబోలు లక్ష్మణరావు,సీనియర్ దేవరపల్లి భాస్కర్ రావు,మాజీ సొసైటీ చైర్మన్ పెద్దబోయిన మల్లేశ్వరరావు,సొసైటీ చైర్మన్ లు నర్వనేని అంజయ్య, చావా వేంకటేశ్వర రావు,మండల కో ఆప్షన్ షేక్ కమ్లి, మండల యూత్ అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ,సీనియర్ నాయకులు మేకల కృష్ణ,ఉబ్బన వెంకటరత్నం,కొరకొప్పు ప్రసాద్, అజ్మీరా జమలయ్య, ఏఎంసి డైరెక్టర్ కట్టా అర్లప్ప,పాలడుగు శంకర్ రావు,బొల్లం వెంకటేశ్వర్లు, సోషల్ మీడియా ప్రతినిధులు కిరణ్,ఏనుగుల అంజి మాజీ సర్పంచ్ లు,ఎంపిటిసిలు,ఇతర ప్రజా ప్రతినిధులు,మండల,గ్రామ ముఖ్య నాయకులు,కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్ ఆరోపణలను ఎదిరిస్తూ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

**-ఆత్మ పరిశీలన చేసుకొని ఆరోపణలు చేయండి...**

**-పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు: పంది వెంకటేశ్వర్లు**

**-వట్టి చేతులతో వచ్చిన మనిషికి వందల కోట్లు ఎలా వచ్చాయి?**

**-ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి: పొట్లపల్లి వెంకటేశ్వరరావు**

**-మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చేసిన అభివృద్ధి శూన్యం**

**మాల మహానాడు జాతీయ నాయకులు: మేకతోట్టి కాంతయ్య**



**పెనుబల్లి, ఫిబ్రవరి01 (ప్రజాజ్యోతి):**

పెనుబల్లి మండలం టేకులపల్లి గ్రామంలో శనివారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ముఖ్య సమావేశం సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి ఆదేశానుసారం మండల అధ్యక్షులు పంది వెంకటేశ్వర్లు అధ్యక్షతన కీసర శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం సత్తుపల్లి నియోజకవర్గం లో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య నిర్వహించిన మున్సిపాలిటీ అభినందన సభలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని, సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ పరిపాలనను కించపరుస్తూ మాట్లాడిన వ్యాఖ్యలను ఖండిస్తూ సభ ప్రారంభించారు.

పంది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ...

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు సండ్ర వెంకట వీరయ్య కు కనిపించడం లేదని, మొన్ననే కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అనే నాలుగు పథకాలను ప్రవేశపెట్టి మండలానికి ఒక యూనిట్ చొప్పున మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకుని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయడం జరిగిందని, ప్రజల వద్ద నుండి కాంగ్రెస్ నాయకులు టీ టాక్స్ పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వెంకట వీరయ్య చేస్తున్నారని అన్నారు. జలగం వెంగళరావు, తుమ్మల నాగేశ్వరావు నాయకులుగా ఉన్న సమయంలోనే సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధి జరిగింది అని సండ్ర వెంకట వీరయ్య ఒప్పుకున్నారు. అంటే సండ్ర సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు చేసింది ఏమీ లేదు అని అర్థం అని అన్నారు.

పొట్లపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ...

సండ్ర వెంకట వీరయ్య సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ పై నిరాధారణ ఆరోపణలు చేయడం సరికాదని, మట్టా రాగమయి నియోజకవర్గం అభివృద్ధి పనులను పరుగులు పెట్టిస్తున్నారని, సండ్ర కు తెలియకపోతే గురుకుల పాఠశాలలోని పసిపిల్లలను అడిగితే అభివృద్ధి ఏంటో చెబుతారని ఎద్దేవా చేశారు. 2009లో సాధారణ బొలేరో లో సత్తుపల్లి కి వచ్చిన మాజీ ఎమ్మెల్యే సండ్ర కు వందల కోట్ల రూపాయల ఆస్తులు ఎలా కూడ పెట్టారో తెలపాలన్నారు. సండ్ర కుటుంబ సభ్యులకు విశాఖపట్నంలో పదుల సంఖ్యలో ఎకరాలు ఎలా వచ్చాయో తెలపాలి, కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరులో సండ్ర కుమారుడైన సండ్ర భార్గవ్ పేరున కోట్ల రూపాయల వ్యాపార సముదాయాలు ఎలా వచ్చాయి, హైదరాబాద్ నగరంలోని జూబ్లీహిల్స్ లో 50 కోట్లకు పైన విశాలమైన భవనం ఎలా నిర్మించుకున్నారు, ఎలక్షన్ సమయంలో అఫడవిట్ లో షాద్ నగర్ లోని తొండపల్లి గ్రామంలో 400 గజాలు చూపించి 2500 పై గజాలు ఎలా సంపాదించారో సత్తుపల్లి నియోజకవర్గం ప్రజలకు సమాధానం చెప్పాలని హెచ్చరించారు.